క్లుప్తంగా

నివాళి



చెంగమ్మ మృతదేహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు రూరల్ : తడలో రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గూడూరు మండలం మేకనూరుకు చెందిన విఘ్నేశ్వర్‌లాల్ తల్లి చెంగమ్మ శుక్రవారం మృతిచెందారు. ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు మేకనూరు గ్రామానికి చేరుకుని చెంగమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విఘ్నేశర్‌లాల్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. గూడూరు సెబ్ సీఐ విజయకుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు మంజూరు చేయాలని వినతి



డీటీకి వినతి పత్రం అందజేస్తున్న భువనగిరిపాళెం గ్రామస్తులు

ఓజిలి: ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని భువనగిరిపాళెం గ్రామస్తులు కోరారు. వారు శుక్రవారం డీటీ సాయిప్రియాంకకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబర్ 67–3, 4లో 8.02 ఎకరాలు అసైన్డ్ భూమిని 17 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలు సాగు చేసుకుంటున్నట్టు తెలిపారు. వాటికి పట్టాలు మంజూరు చేసి హక్కులు కల్పించాలని కోరారు.

నిప్పోలో ఘనంగా ఫౌండర్స్ డే



బహుమతి అందుకుంటున్న ఉద్యోగి

తడ: స్థానిక నిప్పో పరిశ్రమలో శుక్రవారం ఫౌండర్స్ డేను ఘనంగా నిర్వహించారు. పరిశ్రమ వ్యవస్థాపకులు పొట్టిపాటి ఓబుల్ రెడ్డి జన్మదినాన్ని పండుగా వాతావరణంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఆటల పోటీలు, నిర్వహించి విజేతలు, సీనియర్ కార్మికులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపోలో ఆసుపత్రి వైద్యుడు గంగాధర్‌రెడ్డి పాల్గొని సామాజిక సేవలో చూపే శ్రద్ధను కొనియాడారు. నిప్పో ప్రెసిడెంట్ ఎం.శంకర్ రెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ మురళీమోహన్‌రావు, పరిశ్రమ ప్రతినిధులు మోహన్‌రామిరెడ్డి, మ్యాథ్యూస్, నాగరాజు పాల్గొన్నారు.

భూ సమస్యపై విచారణ



గ్రామస్తులతో చర్చిస్తున్న అధికారులు

చిల్లకూరు : మండలంలోని అన్నంబాకలో మూడు కుటుంబాల మధ్య నెలకొన్న భూ సమస్యపై తహసీల్దార్ శ్రీనివాసులు, సీఐ దశరథరామారావు, ఎస్ఐ అంజిరెడ్డి శుక్రవారం గ్రామంలో విచారణ చేపట్టారు. వివాదానికి గల కారణంపై ఆరా తీశారు. అక్కడ ముగ్గురి కుటుంబ సభ్యులతో చర్చించారు. విలేజ్ సర్వేయర్‌ను పిలిపించి సర్వే చేయించారు. వివాదాల జోలికి వెళ్లకుండా అందరూ సర్దుకుపోవాలని సూచించారు.

లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించండి



మాట్లాడుతున్న జడ్జి సులోచనరాణి

వెంకటగిరి(సైదాపురం) : ఈ నెల 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై కక్షిదారులకు అవగాహన కల్పించి ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జి వి.సులోచనరాణి పోలీసులను ఆదేశించారు. ఆమె శుక్రవారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పోలీసులు, న్యాయవాదులతో సమావేశమయ్యారు.

ఆడుదాం ఆంధ్రా రిజిస్ట్రేషన్‌పై అవగాహన

కలువాయి: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం రిజిస్ట్రేషన్‌పై సమగ్రశిక్ష ఏఎంవో జి.సుధీర్‌బాబు అవగాహన కల్పించారు. ఆయన శుక్రవారం కలువాయి శివసాయి కళాశాలలో విద్యార్థులతో సమావేశమయ్యారు. ఆన్‌లైన్‌లో ఆడుదాం ఆంధ్రా పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ ఎలా చేసుకోవాలో వివరించారు. అనంతరం సచివాలయాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో మాట్లాడారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష అసిస్టెంట్ ఆఫీసర్ ఏ.ప్రసాద్, విద్యాశాఖ అధికారి శేషగిరిరావు, ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్, సీఆర్ఎంటీఎస్ నాగేశ్వరరావు, మహేశ్, శ్రీహరి పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలుద్దాం



వెంకటగిరి రూరల్ : వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్ : పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం కాంపాళెంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వ హయాంలోనూ లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు తీస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, జేసీఎస్ కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఉమామహేశ్వరి, కౌన్సిలర్లు సుభావలి, ఎంఏ నారాయణ, నారిశేఖర్, శంకరయ్య, కళ్యాణి పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ సెంటర్ వద్ద..

పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పి.లక్ష్మి, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, కౌన్సిలర్ కళ్యాణి, సుబ్బారావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బాలాయపల్లి (డక్కిలి): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బాబి చౌదరి తెలిపారు. మండలంలోని వెంగమాంబపురం సచివాలయంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.వెంకటసుబ్బయ్య, బాలాయపల్లి సొసైటీ అధ్యక్షుడు పల్లంటి రాంబాబు నాయుడు, సుబ్బరాయులు నాయుడు, నిడగల్లు సొసైటీ అధ్యక్షుడు రంగనాథం, నాయకులు వీరపనాయుడు, అల్లం శేఖర్, మణికుమార్, మునివాసు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగనన్న లక్ష్యం

డక్కిలి: ప్రజా సంక్షేమమే సీఎం జగనన్న లక్ష్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీపీ గోను రాజశేఖర్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంబులూరు సచివాలయంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాధవయ్యపాళెం సొసైటీ అధ్యక్షుడు నర్రావుల వేణుగోపాల్ నాయుడు, సర్పంచ్ గానుగ చాముండేశ్వరి, ఆవుల రవి, పోలయ్య, పొట్ట చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కలువాయి: అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ బి.అనిల్‌కుమార్ రెడ్డి తెలిపారు. తెలుగురాయపురం సచివాలయం పరిధిలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. జగనన్న చేస్తున్న మేలును గుర్తించి మరోసారి ఆయనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

రాపూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రవీంద్రారెడ్డి తెలిపారు. వారు శుక్రవారం కంబాలపల్లి సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, ఎంపీటీసీ శివరావమ్మ, సర్పంచ్ బండేమ్మ, నాయకులు రమణారెడ్డి, మధురెడ్డి, బాలకృష్ణారెడ్డి, రత్నయ్య, పెంచలయ్య, భాస్కర్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, మహేష్‌రెడ్డి, అనీల్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా జగన్

తడ: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమానికి చిరునామా అని ఎంపీపీ కె.రఘురెడ్డి తెలిపారు. తడకండ్రిగ సచివాలయం–2లో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.ఆర్ముగం, జేసీఎస్ కన్వీనర్ ఆర్‌కే సుందర్‌రెడ్డి, సర్పంచ్ తుమ్మా జయప్రద, ఎంపీడీవో అమోసుబాబు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం

చిల్లకూరు : సంక్షేమ ప్రదాత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుందామని జెడ్పీటీసీ మన్నెం శీనయ్య తెలిపారు. మండలంలోని ఉడతావారిపాళెం సచివాలయంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పులివిజయమ్మ, జేసీఎస్ కన్వీనర్ వెదనపర్తి మనోజ్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా నవరత్నాల వెలుగులు

కోట : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న నవరత్నాలతో ప్రతి ఇంటా వెలుగులు నింపారని ఎంపీపీ దాసరి అంజమ్మ తెలిపారు. మండలంలోని ఊనుగుంటపాళెంలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోటయ్య, సర్పంచ్ చెంగయ్య, చేవూరు నాగేశ్వరరావు, లింగప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సుపరిపాలనను కొనసాగించుకుందాం

పెళ్లకూరు: రాష్ట్రంలో అర్హులకు నేరుగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనను మళ్లీ కొనసాగించుకుందామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం పిలుపునిచ్చారు. పాలచ్చూరు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్‌బాబు, సర్పంచ్ పెళ్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు, వీఆర్వో రమేష్, గ్రామ కార్యదర్శి వసంత్‌కుమార్ పాల్గొన్నారు.



బాలాయపల్లి : వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న వెందోటి కార్తీక్‌రెడ్డి



డక్కిలి: వెంబులూరు సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



రాపూరు: వలంటీర్లకు కిట్లు పంపిణీ చేస్తున్న దయాకర్‌రెడ్డి, పెంచలరెడ్డి



కలువాయి: తెలుగురాయపురంలో బ్రోచర్ అందజేస్తున్న నాయకులు



పెళ్లకూరు : సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



కోట: ప్రభుత్వ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దాసరి అంజమ్మ



చిల్లకూరు : వలంటీర్లకు కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ

అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని వినతి

రాపూరు: మండలంలోని రావిగుంటపల్లిలో చేసిన అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని రాష్ట్ర మహిళా శక్తి అధ్యక్షురాలు విజయమ్మ డిమాండ్ చేశారు. ఆమె శుక్రవారం స్థానికులతో కలిసి డీటీ సునీల్‌కు వినతి పత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ రావిగుంటపల్లికి చెందిన 800 ఎకరాల భూమిని కొంతమంది అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. గ్రామంలోని పేదలకు సెంటు భూమి కూడా లేదని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళితే గ్రామానికి చెందిన వారి పేర్లతో రికార్డులు లేవని చెప్పారని తెలిపారు. ఇప్పుడు రీ సర్వే చేస్తున్నారని, రికార్డులు లేనప్పుడు రీసర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు.



ర్యాలీ చేస్తున్న రావిగుంటపల్లి గ్రామస్తులు

జిల్లా అధికారులు స్పందించి రావిగుంటపల్లి భూములను పేద ప్రజలకు పంచాలని కోరారు. అంతకుమందు పెట్రోల్ బంక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు.

ఉచితంగా న్యాయ సేవలు

నాయుడుపేట : ప్రజలు ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చని నాయుడుపేట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.సంయుక్త తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఎల్ఏ సాగరం వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ బాధితులపై వివక్ష చూపరాదన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అందజేస్తున్న సేవలను పరిశీలించి వైద్యులను అభినందించారు. కార్యక్రమంలో సీఐ నరసింహారావు, డాక్టర్ సుబ్బారావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వి.పార్థసారథిరెడ్డి, న్యాయవాదులు సీహెచ్ కుమార్, పి.గంగాప్రసాద్, షేక్ రఫీ, రమణయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి సంయుక్త

25 దుకాణాలకు నోటీసులు

కోట: స్థానిక బజారువీధిలో ఉన్న పంచాయతీకి చెందిన 25 దుకాణాలకు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు నోటీసులు జారీ చేశారు. ఆర్టీసీ బస్టాండు వద్ద 25 షాపులు ఉన్నాయి. కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ నెల 7వ తేదీలోపు వాటిని ఖాళీ చేయాలని సూచించారు. అదేవిధంగా 2018 ఆగస్టు నుంచి పంచాయతీకి బకాయి ఉన్న బాడుగలు చెల్లించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలను వేలం ద్వారా లీజుకు కేటాయిస్తామని వెల్లడించారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



గూడూరులో ర్యాలీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు



రాపూరులో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

గూడూరు రూరల్ : ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి పి.విజయ మహేష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ పీర కుమార్ తదతరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. డాక్టర్ చంద్రహాస్, న్యాయవాది మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు. చెన్నూరు పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

రాపూరు: ఎయిడ్స్‌కు మందు లేదని, నివారణ ఒకటే మార్గమని వేపినాపి పీహెచ్‌సీ వైద్యులు సుదర్శనమ్మ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ, మానవ హారం ఏర్పాటుచేశారు. సూపర్‌వైజర్ లింగమూర్తి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఇందిర విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. చిత్ర లేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సిబ్బంది విశాలి, చంద్రశేఖర్, శివ పాల్గొన్నారు.

దొరవారిసత్రం : స్థానిక పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు శుక్రవారం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి చైతన్య మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సంపూర్ణమ్మ, సీహెచ్ఎన్ పద్మావతి, హెల్త్ విజిటర్ మైథిలీ, సూపర్‌వైజర్స్ గోపి, కిరణ్ పాల్గొన్నారు.

కలువాయిలో..

కలువాయి: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం శివసాయి డిగ్రీ కళాశాల, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది సంయుక్తంగా ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో మానవ హారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.నరేంద్ర కుమార్, పి.శ్రీనివాసులు, వైద్యాధికారి డాక్టర్ రామకుమారి, ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కోటలో...

కోట: ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా విద్యానగర్ ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ రామక్రిష్ణారెడ్డి, గాది శ్రీనివాస్, కోఆర్డినేటర్ రాజేష్, డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, మాధవయ్య, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్

కలువాయి: జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శానిటేషన్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో గోవర్ధన్ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తుపాను హెచ్చరికలు, కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో శానిటేషన్ సమస్య తలెత్తితే 8008502948 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. వెంటనే సిబ్బందిని పంపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడి పూజ

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని రాణీపేట రెండో వీధిలో గురువారం రాత్రి సప్పరపు ఉదయ్‌కృష్ణ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆర్బీకేలకు చేరిన ఎరువులు

సైదాపురం : రబీ సీజన్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులను సిద్ధం చేసినట్లు ఏవో హైమావతి తెలిపారు. ఆమె శుక్రవారం పాలూరు రాజపాళెం రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. మండలానికి 15 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ, 10 మెట్రిక్ టన్నుల ఎరువులు వచ్చినట్టు తెలిపారు.

నేడు మండల సమావేశం

గూడూరు రూరల్ : మండల సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10–30 గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. అన్ని శాఖల అధికారులు అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలు, పనుల పురోగతికి సంబందించిన వివరాలు తీసుకుని రావాలని సూచించారు.

చురుగ్గా పింఛన్ల పంపిణీ

సైదాపురం: మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే వలంటీర్లు పింఛన్ల పంపిణీ చేపట్టారు. కొత్తగా మంజూరైన లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను మొత్తం అందజేశారు.

ఓజిలి: మండలంలోని రాచపాళెం, గుర్రంకొండ, ఆర్మేనిపాడు, చిలమానుచేను గ్రామాల్లో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీడీవో రజనీకాంత్ తనిఖీ చేశారు. మండలంలో 70 శాతం పింఛన్లు పంపిణీ చేశామని తెలిపారు.

90 శాతానికి పైగా పింఛన్ల పంపిణీ

నాయుడుపేట టౌన్ : నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం సాయంత్రానికి 90 శాతానికి పైగా పింఛన్లు పంపిణీ చేసినట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపాలిటీలో మొత్తం 4145 మంది పింఛనుదారులు ఉన్నారని తెలిపారు. సాయంత్రం వరకు 3,900 మందికి మొత్తాలు అందజేసినట్టు తెలిపారు. మిగిలిన వారికి శనివారం అందజేస్తామన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

నాయుడుపేట టౌన్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తిరుపతిలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నాయుడుపేట నవజీవన్ సీసీ సంస్థకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు ప్రదానం చేసినట్టు సంస్థ మేనేజర్ కె.బాలాజి తెలిపారు. ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తమ సంస్థ చేపట్టిన కార్యక్రమాలను గుర్తించి సిబ్బందికి ప్రశంసా పత్రాలను తిరుపతి జిల్లా డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీహరి, డీఎల్ఏటీవో సి.అరుణ అందజేసినట్టు పేర్కొన్నారు.



నవజీవన్ సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న అధికారులు





ఊపందుకున్న వ్యవసాయ పనులు

వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు దొరవారిసత్రం మండలంలోని కాలువలు ప్రవహిస్తున్నాయి. నెర్రికాలువ, పాల కాలువ, కన్నాకాలువ వరద నీటితో పరవళ్లు తొక్కుతున్నాయి. అదే విధంగా వివిధ గ్రామాల్లోని చెరువుల్లోకి నీరు చేరింది. దీంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

\- దొరవారిసత్రం

నేడు 10వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు మల్లమ్మ టెంపుల్ సచివాలయం పరిధిలో శనివారం వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు నేదురుమల్లి కార్యాలయ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొనాలని కోరారు.

కండలేరులో 11.283 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో శుక్రవారం నాటికి 11.283 టీఎంసీ నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. వరద కాలువ నుంచి జలాశయానికి 2500 క్యూసెక్కుల నీరు చేరుతోందని పేర్కొన్నారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిజ్‌కు 135 క్యూసెక్కుల నీటిని విడుదలచేస్తున్నట్లు పేర్కొన్నారు.

భూ పంపిణీపై సమీక్ష

చిల్లకూరు : రాష్ట్ర ప్రభుత్వం తొలి విడతలో భూములు పంపిణీ చేసిందని, రెండో విడత పంపిణీ చేసేందుకు ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతుల వివరాలు సేకరించాలని తహసీల్దార్ శ్రీనివాసులు ఆదేశించారు. ఆయన శుక్రవారం వీఆర్వోలతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లుగా భూములు సాగు చేసుకుంటున్న వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మేరకు తొలి విడతలో పలువురికి హక్కు పత్రాలు అందజేసినట్టు చెప్పారు. ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారి వివరాలు సేకరించి అసైన్‌మెంట్ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ మస్తానయ్య, ఆర్ఐ రమ్యస్వాతి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

సైదాపురం: స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. 18 మెట్లను విశేషంగా అలంకరించారు. భక్తుల అయ్యప్ప నామస్మరణతో ఆలయం మారుమోగింది.